# శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్

# అట్టహాసంగా ప్రారంభం

- సుజాతనగర్ ప్రాంత వాసులకు చేరువగా కార్పొరేట్ వైద్యం
- అధునాతన వైద్య పరికరాలు అందుబాటులోకి..
- మంచి వైద్య సేవలు అందించాలన్నదే లక్ష్యం
- ఏజెన్సీ వాసులకు అతి తక్కువ ఖర్చులతో వైద్య సదుపాయం
- శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి, డాక్టర్ వేణుగోపాల్ నడికుడి



**కొత్తగూడెం, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం విద్యానగర్‌లోని బైపాస్‌లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వందలాది మందికి మంచి సక్సెస్‌ఫుల్‌గా ఆపరేషన్లు నిర్వహించి.. ఎంతో మందికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తూ.. అందరి మన్ననలు పొందుతోంది. ఆస్పత్రి సేవలను మరింత విస్తరింప చేయాలన్న సంకల్పంతో సుజాతానగర్‌లో మరో బ్రాంచ్‌ను సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ శైలేష్ కుమార్ నడికుడి, ప్రముఖ అనస్థీషియా, క్రిటికల్ కేర్ అండ్ ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ నడికుడి వేణుగోపాల్. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సుజాతనగర్ ప్రాంత వాసులకు చేరువగా కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఇక్కడ శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధునాతన వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. మంచి వైద్య సేవలు అతి తక్కువ ఖర్చులతో ఏజెన్సీ ప్రాంత వాసులకు అందించాలన్నదే లక్ష్యంగా సుజాతనగర్‌లో ఆస్పత్రిని నెలకొల్పామన్నారు. 24గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడంతో పాటు ల్యాబ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామన్నారు. అతి తక్కువ ధరలకే అత్యాధునిక వైద్యం పంచుతూ.. లాభాపేక్షకు తావులేకుండా నిస్వార్ధ వైద్య సేవలు అందించాలని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను ఏర్పాటు చేశామన్నారు. అతి సామాన్యులకు సైతం అన్ని రకాల కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ ప్రధానంగా క్రిటికల్ కేర్ కేసులు, ఎమర్జెన్సీ కేసులతో పాటు యాక్సిడెంటల్ కేసులకు అత్యాధునిక పద్దతుల్లో కొత్తగూడెం గుమ్మంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. నడి నెత్తి ఎముక నుంచి బొటనవేలి ఎముక వరకు ఎలాంటి సమస్య వచ్చినా తమ అపారమైన అనుభవంతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రధానంగా కాంప్లికేటెడ్ కేసులు, ఫ్రాక్చర్ కేసులు, ఇన్‌ఫెక్షన్ అయిన గాయాలతో పాటు పోలియో, పుట్టుకతో వచ్చే కాళ్లు, చేతుల వంకర్లు, లిగమెంట్ సర్జరీస్‌తో పాటు జాయింట్ రీప్లేస్‌మెంట్ వంటి మహానగరాలకు పరిమితమైన వైద్య సేవలను ఏజెన్సీ వాసులకు అతి తక్కువ ఖర్చులతో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మార్కెటింగ్ మేనేజర్ విశాల్ నడికుడి, ఆస్పత్రి సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# 28 నుంచి ప్రజా పాలన

**కొత్తగూడెం, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 28 నుండి జనవరి 6 తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రజపాలన కార్యక్రమం నిర్వహణపై సోమవారం జిల్లా, నియోజక, మండల అదికారులు, మున్సిపల్ కమిషర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమం.నిర్వహణపై 26వ తేదీ మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖమ్మం కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించనున్నారని నిర్దేశించిన అధికారులు హాజరుకావాలని చెప్పారు. ఈ నెల 28 వ తేదీ నుండి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం రేపు ఉదయం 9.30 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు చెప్పారు. అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, తహాశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డివిజన్ స్థాయి అధికారులు హాజరుకావాలని చెప్పారు. ఈ సమావేశం లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై మంత్రి అవగాహన కలిగిస్తారన్నారు. ప్రజా పాలన కార్యక్రమం 8 పని దినాలలో



నిర్వహించాల్సి ఉన్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకటి, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఒకటి నిర్వహించుటకు షెడ్యూల్ తయారు చేయాలని చెప్పారు. ప్రభుత్వ సెలవు రోజులు అనగా డిసెంబర్ 31, జనవరి 1 మినహాయించి డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించాలని చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమం గ్రామీణ ప్రాంతంలోని ప్రతి గ్రామ పంచాయతీలోను, పట్టణ ప్రాంతంలోని ప్రతి మున్సిపల్ వార్డులోను నిర్వహించాలని చెప్పారు.

**ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించే పథకాలు**

1.మహాలక్ష్మి పథకం
2.రైతు భరోసా పథకం
3.గృహ జ్యోతి పథకం
4. ఇందిరమ్మ ఇండ్లు పథకం
5. చేయూత పథకం

జిల్లాలో రేపు నిర్వహించనున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రజాపాలన సన్నాహక సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 481 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాలిటీలల్లో నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసినట్లు చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రతి రోజు వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ తో పాటు నివేదికలు అందచేయాలని అధికారులకు సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు డా రాంబాబు, మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సీఈవో విద్యాలతతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



### ఏసుక్రీస్తు సందేశం ప్రపంచ

# మానవాళికి గొప్ప సందేశం

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**కొత్తగూడెం, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి, మతసామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ, ప్రేమ దయా కరుణ జాలి క్రీస్తు సందేశం అని, క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచలో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు జన్మదిన అందరికీ పవిత్రమని, యేసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించాడని, ప్రభువైన యేసు మానవాళికి ఆదర్శనీయుడన్నారు. అందరూ క్షమాగుణం, సేవా భావం,మానవత్వం కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు దీవెనలతో అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, కుల మతాలకతీతంగా మెలగాలని సీతారాములు అన్నారు.